నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 17 డిసెంబర్ 2023 : పేజీలు 12

## జిల్లా ఎస్పీకి ప్రతిష్టాత్మక అవార్డు

### - డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం..




**కడప బ్యూరో మేజర్ న్యూస్:** డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డుకు కడప జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర డి.జి.పి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, 'దిశ', శాంతిభద్రతల విభాగం లో అత్యుత్తమ పనితీరు కనబరచిన ఐ.పి.ఎస్ అధికారులకు కమెండేషన్ అవార్డు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఈ అవార్డును అందుకున్నారు.



## అమరనాథ్ రెడ్డి తిరుమల పాదయాత్రకి ఘనస్వాగతం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట గ్రామ పంచాయితీ నందు ఉమ్మడి కడప జిల్లా జెడ్.పీ. చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి 21వ తిరుమల మహా పాదయాత్రలి సందర్భంగా మంగంపేట నందు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మరియు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులుకి , డిప్యూటీ మేయర్ నిత్యా నందరెడ్డికి, భారీ గజమాలతో , బాణసంచా కాల్చి, గ్రామ ప్రజలతో గణ స్వాగతం పలికిన లి గుంతకల్ రైల్వే బోర్డు మెంబెర్ మరియు చిత్తూరు జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ లితల్లెమ్ భరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తల్లమ్ విష్ణు వర్ధన్ రెడ్డి, దే సూరి వెంకట సుబ్బారెడ్డి, మొగిలే కాలువ శంకర్ రెడ్డి,

మిగతా 2లో




# చిరుద్యోగులైన మహిళలపైన నీ ప్రతాపం

- -అంగన్ వాడీకేంద్రాలు తాళాలు పగలగొట్టి రాద్ధాంతం
- -జగన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకో
- -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి

**కమలాపురం మేజర్ న్యూస్:** చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న అంగన్ వాడీకేంద్రాల కార్యకర్తలు హెల్పర్ల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అధికారులతో తాళాలు పగలగొట్టి రాద్ధాంతం చేయడం ఏమిటి అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నాలుగవ రోజు సమ్మెలో పాల్గొన్న అంగన్ వాడీకార్యకర్తలు హెల్పర్లకు సంఘీభావం తెలిపారు . న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం చేస్తున్న వారి పోరాటానికి మద్దతును అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పుత్తానరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా తక్కువ వేతనాలతో పనిచేస్తూ తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న అంగన్ వాడీలపై జగన్ రెడ్డి రాద్ధాంతం చేయకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు తక్షణమే

మిగతా 2లో

## పేదల ఆరోగ్య సంజీవిని ఆరోగ్యశ్రీ

- -ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకం
- -ఈ నెల 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ
- -ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పేదల ఆరోగ్య సంజీవిని డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్యశాల ల్లో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ అధునాతన వైద్య సేవలు పొందేలా ఆరోగ్యశ్రీని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు.రూ 5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని సీఎం జగన్ ఏకంగా రూ 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమన్నారు. వైఎస్ ఆర్ ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే.. ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుందన్నారు.ఎలాంటి సమస్యలు వచ్చినా వైయస్సార్ ఆరోగ్యశ్రీ

మిగతా 2లో

## అక్రమంగా గంజాయి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



వివరాలు 3లో




## ఇంజనీర్ల సమస్యల పరిష్కరించకపోతే సమరానికిసై

## వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.10.50 లక్షల ఆదాయం

వివరాలు 2లో



# డిజీపి నుండి అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ మిరియాల శివరామకృష్ణ




**నిమ్మనపల్లి మేజర్ న్యూస్:** మండల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మిరియాల శివరామకృష్ణ శనివారం ఉత్తమ అవార్డును డిజీపి రాజేంద్రనాథ్ రెడ్డి నుండి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులను త్వరతగితన చేదించడం, నాటు సారా తయారీని అరికట్టడం, జూదాలు, కోడి పందాలు,నేరాలు అదుపు చేయటంలో శివరామకృష్ణ కీలకంగా వ్యవహరించారు. ఈయన సేవలను గుర్తించి డిజిపి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. విజయవాడలోని డిజిపి కార్యాలయంలో రాజేంద్రనాథ్ రెడ్డి నుండి ఈ అవార్డును శివరామకృష్ణ అందుకున్నారు.

# వివాహా వేడుకల్లో తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక మధురెడ్డి కన్వేషన్ హాలులో శనివారం జరిగిన వివాహా వేడుకల్లో ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులు ప్రణతిరెడ్డి, అరవింద్ రెడ్డిలను తులసిరెడ్డి దీవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాల్లో భార్య,భర్తల బంధం అతి పవిత్రమైందని, దీనికి పెళ్లి చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుందన్నారు. అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మహిళా ఎస్సై హైమావతిపై దాడికి ఖండన




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు కమిటీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు వంకదారి నరేంద్ర రావు శనివారం ప్రొద్దుటూరు వన్ టౌన్ మహిళా ఎస్సై హైమావతి పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఇది హేమమైన చర్య అని, ప్రొద్దుటూరులోని పోలీస్ డిపార్ట్మెంట్ కి రక్షణ లేకపోతే మామూలు జనాల పరిస్థితి ఏంటి దాడి చేసిన దుండగుల పైన ఇంత వరకు కేసు కట్టకపోవడం కూడా బాధాకరమన్నారు. విచారణ జరిపించి దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. మహిళా అడిషనల్ డిఎస్పి ఉండి కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి కో కన్వీనర్ గౌరీశంకర్ ప్రొద్దుటూరు సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు చలపతిరావు రమణయ్య చిన్న నరసింహ ప్రకాష్ పాల్గొన్నారు.

# వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.10.50 లక్షల ఆదాయం

## - రూ. 2,40 లక్షల మద్యం ధ్వంసం..

## - మదనపల్లి ఎస్ఈబి సీఐ శ్రీహరి రెడ్డి...

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి పట్టణం, బెంగళూరు రోడ్డులోని నక్కల దిన్నె సమీపంలో ఉన్న ఎస్ఈబి పోలీస్ స్టేషన్లో శనివారం జరిగిన వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.10.50 లక్షలు ఆదాయం వచ్చిందని సెబ్ సీఐ శ్రీహరిరెడ్డి తెలిపారు. అలాగే వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన రూ.2.40 లక్షల కర్ణాటక మద్యం ధ్వంసం చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మొత్తం 30 వాహనాలకు శనివారం వేలం పాటలు నిర్వహించగా.. పాట దారులు బహిరంగ వేలంలో పాల్గొని వాహనాలను దక్కించు కున్నారని చెప్పారు. దీంతో ప్రభుత్వానికి జీఎస్టీతో కలిపి రూ.10.50 లక్షల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అలాగే ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన రూ.2.40 లక్షల కర్ణాటక మద్యం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజ్ కమల్, సిబ్బంది పాల్గొన్నారు.



# చిరు ఉద్యోగులైన మహిళలపైన నీ ప్రతాపం...

**(మొదటి పేజీ తరువాయి)**వేతనాలు పెంచి వారి ప్రయోజనాలను కాపాడాలన్నారు సమ్మెతో మూతపడిన అంగన్ వాడీ కేంద్రాలను నిరంకుశంగా అధికారులతో తాళాలు పగలగొట్టించి తెరిపించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సమ్మె చేస్తున్న వారంతా ఈ చిన్న పాటి ఉద్యోగం పైనే ఆధారపడి ఉన్నారని గుర్తుంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు మైనార్టీ టిడిపి అధ్యక్షులు ఖాదర్ బాషా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి మండల టిడిపి కన్వీనర్ రాఘవరెడ్డి ఎన్.టి. యసి రాష్ట్ర నాయకులు శీలంశెట్టి మల్లేష్ ప్రభాకర్ రెడ్డి సుబ్బరాయుడు యాదవ్ అబ్దుల్ నబీ పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



# పేదల ఆరోగ్య సంజీవిని ఆరోగ్యశ్రీ

**(మొదటి పేజీ తరువాయి)** అండగా నిలుస్తుందన్నారు. అన్ని రకాల క్యాన్సర్లకు పరిమితి లేకుండా ఉచితంగా వైద్యం అందిస్తున్నార న్నారు. వార్షిక ఆదాయం రూ.5 లక్షలు ఉన్న ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చడంతో రాష్ట్రంలో 90 శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీతో లబ్ధి పొందుతున్నామన్నారు.ఈనెల 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.42 కోట్ల కొత్త కార్డులను పంపిణీ చేస్తున్నారన్నారు.ఈ నెల 18 న గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతులమీదుగా మెగా ఆరోగ్యశ్రీ అవేర్ నెస్ ప్రోగ్రామును ప్రారంభిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు తో పాటు ఆరోగ్యశ్రీ బ్రోచర్లను కూడా పంపిణీ చేసి, ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్ లోడ్ చేయించడం జరుగుతుందన్నారు క్యూ ఆర్ కోడ్ లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డుల జారీ.. క్యూ ఆర్ కోడ్ లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోందన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కార్డులో ఉన్న సభ్యుల యొక్క మెడికల్ రికార్డులను చూసుకునే సౌలభ్యం ఉంటుందన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించాలి.ఆరోగ్యశ్రీ కింద పేర్కొన్న వ్యాధులు, విధానాల గురించి విస్తృతంగా ప్రచారం చేయడం కోసం ఆరోగ్యమిత్రలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సీహెచ్ఓలు విస్తృతంగా ఆరోగ్యశ్రీ పథకం పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో ఆరోగ్య శ్రీ యాప్ను డౌన్లోడ్ చేసుంటే సభ్యుల యొక్క ఆధార్ నెంబర్ కానీ, ఆరోగ్య శ్రీ కార్డు నెంబర్ ద్వారా కానీ లాగిన్ అయ్యే వెసులుబాటు ఉందని, ఈ యాప్ ద్వారా ఆరోగ్యశ్రీ ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల వివరాలు, ఆరోగ్యమిత్రుల వివరాలు ,బ్లడ్ బ్యాంకుల వివరాలు,మెడికల్ స్టోర్ ల వివరాలు, జిపిఎస్ లొకేషన్ కూడా చూసుకోవచ్చునన్నారు.జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ బలోపేతం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో సీఎం జగన్ ఆరోగ్యశ్రీ ని మరింత బలోపేతం చేస్తున్నారన్నారు.టిడిపి హయాంలో ఆరోగ్యశ్రీ క్రింద 1059 జబ్బులకు చికిత్సలు/ శస్త్ర చికిత్సలు ఉండగా జగన్ పాలనలో 3257కు పెంచారన్నారు.గత పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి రూ 2 లక్షలు ఉండేదని ,జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 5 లక్షలకు పరిమితిని పెంచి,ఇప్పుడు ఏకంగా రూ 25 లక్షల వరకు పరిమితిని పెంచారన్నారు.35 ఎకరాల తడి, పొడి భూములున్నా, సొంత కారు వున్నా ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్యశ్రీ కార్డుని మంజూరు చేస్తున్నారన్నారు.చికిత్సలు/ శస్త్ర చికిత్సల అనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో భత్యం క్రింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 ను అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి రాష్ట్రాలలో కూడా సూపర్ స్పెషాలిటీ జబ్బులకు పథకం క్రింద వైద్యం అందేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. ఇతర రాష్ట్రాల వారు మన రాష్ట్రంలో ఎక్కడైనా ప్రమాదాలకు గురై అత్యవసర పరిస్థితుల్లో ఉంటే 23 విభాగాల ప్రమాదాలకు ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యం అందిస్తుండడం సీఎం జగన్ మంచి మనసుకు నిదర్శనమన్నారు. సంవత్సరం పాటు ఉచితం గా మందులు అందించే పాలో అప్ మెడికల్ ప్యాకేజీలను కూడా సీఎం జగన్ పెంచారన్నారు.నెట్ వర్క్ ఆసుపత్రుల బిల్లులను త్వరితగతిన చెల్లిస్తున్నారన్నారు.డయాల్ సిస్ రోగులకు రూ 10 వేలు ప్రతి నెలా పెన్షన్ అందిస్తున్నారన్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న రాయచోటి వందపడకల ఆసుపత్రి. వచ్చే వారంలో రాయచోటిలో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.కడప లో రిమ్స్ ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి,క్యాన్సర్ ఆసుపత్రి,మానసిక ఆసుపత్రులు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఉద్దానంలో మాదిరిగా కిడ్నీ ఆసుపత్రిని కూడా రాయచోటిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు..సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం

## -పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్




**కడప, మేజర్న్యూస్:** ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందని, పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని గౌరవ పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రిమ్స్ మెడికల్ కళాశాల సెమినార్ హాల్ నందు .. "శాశ్వత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో.. పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, స్టాఫ్, సిబ్బంది, స్టూడెంట్స్ కు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే.. లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించు కోవచ్చున్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదా లత్ కార్యా లయంలో సంప్రదిం చవచ్చని లేదా సెల్ నెంబర్లు : 86396 84279, 99637 31698 లకు కాల్ చేసి చట్ట ముపై సరైన అవగా హన పొందవచ్చని తెలియజేశారు.

# ఘనస్వాగతం

**(మొదటి పేజీ తరువాయి)**నరసింహా రాజు , శ్రీకాంత్ , కులాయప్ప,సలీం, కమాల్ భాష, నరసింహులు, శ్రీకాంత్, కిరణ్, రాధ, మంగమ్మ, లతా, మనీన, వెంకట సుబ్బమ్మ, హేమలత, విజయమ్మ, కుమారి, చిన్నక్క, రామాదేవి, బుజ్జి, మారతమ్మ, నరసమ్మ, సావిత్రి, వెంకట సుబ్బమ్మ, పద్మావతమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## అక్రమ మద్యం, ద్విచక్ర వాహనం స్వాధీనం: ఇద్దరు అరెస్టు

ములకలచెరువు, మేజర్ న్యూస్, :ములకలచెరువు మండల కేంద్రంలో మూడు రోడ్ల కోడలిలో శనివారం ఎస్సై గాయత్రి తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కదిరి వైపు నుండి ద్విచక్ర వాహనంలో కదిరి చర్చి వీధికి చెందిన షేక్ ఇలియాస్, గాంధీనగర్ కు చెందిన పటాన్ ముబారక్ లు కర్ణాటక హైవార్డ్స్ టెట్రా 288 ప్యాకెట్లను తరలిస్తుండగా పోలీసులు గుర్తించి వారి వద్ద నుండి ద్విచక్ర వాహనం,రూ 11521/- మద్యం స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో సచివాలయ సిబ్బంది సేవలు...



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ధర్నాలు నేటికీ 5 వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు శనివారం నుండి అంగన్వాడీ కేంద్రాలు సచివాలయం సిబ్బంది ద్వారా అంగన్వాడి కేంద్రాలు తిరిపించి పిల్లలకు పోషక ఆహారాలు అందించారు. పెద్దమండ్యం గ్రామ సచివాలయం ఒక్కొక్క సిబ్బందికి రెండు, మూడు అంగన్వాడీ కేంద్రాలు అప్పగించడం వలన ఎక్కడ అంగన్వాడీ కేంద్రాలు తెరచి నడపాలో తికమక అవుతున్నారు. ఈ విషయం పైన అధికారులు స్పందించి ఒకొక్క సిబ్బంది కి ఒక్క అంగన్వాడీ కేంద్రం అప్పగించాలని సచివాలయం సిబ్బంది వాపోతున్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు.



**పీలేరు మెజర్ న్యూస్:** స్పెషల్ ఏంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు పీలేరు పట్టణంలో శనివారం గంజాయి అక్రమ రవాణా జరుగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని. గంజాయి మరియు డ్రగ్స్ అక్రమ రవాణా సంబంధించి పీలేరు నగర పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ కొరియర్ సర్వీస్ కొరియర్ సర్వీస్, , నవత, క్రాంతి, గరుడ, ఇంద్ర, పార్సల్ మరియు కొరియర్ సర్వీసులందు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ బి. వినోద్ కుమార్ నేత్రుత్వంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్సై లక్ష్మి నరసయ్య మరియు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొనడం జరిగింది. పార్సెల్స్ కి సంబంధించిన డాకుమెంట్స్, గూడ్స్ డిక్లరేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ట్రాన్స్పోర్ట్ కి అనుమతించాలని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పార్సెల్స్ లో గంజాయి, మత్తు పదార్థాలు లేవని నిర్ధారణకు వచ్చాకే డెలివరీ ఇవ్వాలి అని అన్నీ ట్రాన్స్పోర్ట్ మరియు కొరియర్ సర్వీసులకు సర్కులర్ జారీ చేశారు.

## పేకాట రాయుళ్లు ముగ్గురు అరెస్ట్

**ములకలచెరువు,, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని ఆర్ఎన్ తాండ సమీపంలో శనివారం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై లోకేష్ రెడ్డి తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు పేకాటరాయులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 5250/- స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడిపందాలు, నాటు సారా లాంటివి కార్యక్రమాలు చేపట్టిన జరిగిన తమకు సమాచారం అందజేయాలని గ్రామ ప్రజలకు ఎస్సై తెలిపారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ చంద్రబాబునాయుడు తోనే సాధ్యం



**పీలేరు మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని వర్గాల వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని స్వర్ణాంధ్రప్రదేశ్ అతనితోనే సాధ్యమని. సిబిఎన్ ఆర్మీ ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షరీఫ్ శనివారం తెలిపారు. అతని పాలనలో పనికి ఆహారం పథకం లక్షలాదిమంది పేదలకు ఉపాధి కల్పించి డబ్బుతో పాటు బియ్యం కూడా పంపిణీ చేశారని ముస్లింలకు రంజాన్ తోఫా హిందువులకు సంక్రాంతి కానుక కింద ఐదు కిలోల గోధుమపిండి, రెండు కిలోల చక్కెర, కిలో సేమియా 100 గ్రాముల నెయ్యి ఉచితంగా పంపిణీ చేశారని, లెక్కలేనన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఆయన ఏప్రిల్ లో చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ఐదు కోట్ల ఆంధ్రులకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ఆయన ఇచ్చిన తొమ్మిది హామీలను నెరవేరుస్తారని పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గతంలో ఎంతో అభివృద్ధి చేశారని పీలేరు మండలంలో సుమారు 1000 కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ భూములను కాపాడారని మహబూబ్ షరీఫ్ కోరారు.

# ఇంజనీర్ల సమస్యల పరిష్కరించకపోతే సమరానికిసై

### -ఆర్టీపీపీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్టిపిలో సెంట్రల్ బాడీ కమిటీ సమావేశము శనివారం నిర్వహించారు.సమావేశంలో ముఖ్యంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఖాళీలను ఏపీ ట్రాన్స్కో లో 450 ఏపీ జెన్కోలో 400 ఏపీ డిస్కంలో 350 ఖాళీలను త్వరితగతిన డైరెక్టర్ రిక్రూట్మెంట్ విధానంలో నియామకం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిలోనే రిక్రూట్మెంట్ జరపాలని అలా కాకుండా కొత్త రెగ్యులైజేషన్ లేదా కొత్తకాడను ప్రవేశపెట్టి ఇంజనీర్స్ని విభజించి సమస్యలను సృష్టించాలని చూస్తే సహించబమని ఈ సందర్భంగా వారు తెలిపారు. కంపెనీ టూ కంపెనీ ట్రాన్స్ఫర్స్ ని హడావిడిగా సరైన మొడాలిటిస్, గైడ్లైన్స్ లేకుండా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ముఖ్యంగా అన్ని కంపెనీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తీవ్రమైన ఒత్తిడితో పని భారంతో ఉన్నారని, పని భారాన్ని తగ్గించాలంటే త్వరితగతిన ఏఈఈ రిక్రూట్మెంట్ చేయాలని కోరారు. డాక్టర్ ఎంవిఆర్ఆర్టీపీపీలోని సమస్యలపై మాట్లాడుతూ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీళ్లు కొరత తీవ్రంగా ఉందని యూసిబీలో యూనిట్ ఆపరేషన్ మొత్తం ఒక్క ఏఈఈ తోనే నడపాల్సిన పరిస్థితి ఉన్నాయని తీవ్ర అసహన వ్యక్తం చేశారు. ఈ సమస్యను మేనేజ్మెంట్ సారీ తగచిన పరిష్కారం చూపాలని అదేవిధంగా జన్కోలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులను త్వరగా రిక్రూట్మెంట్ చేయాల డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్,ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణ,పబ్లిసిటీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ మరియు అన్ని

## అమర్నాథ్ రెడ్డి తిరుమల మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన నాయకులు



**మైదుకూరు మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి గారి 21వ తిరుమల మహా పాదయాత్ర సందర్భంగా మార్గమధ్యమంలో సంఘీభావం తెలిపిన కడప జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా మైదుకూరు జడ్పిటిసి ఏవి సుబ్బారెడ్డి కాజీపేట వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి అగ్రహారం సొసైటీ బ్యాంక్ చైర్మన్ రాఘవరెడ్డి ఈ పాదయాత్రలో ముక్క వారి పల్లె లో జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్పాటుచేసిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో కడప మేయర్ సురేష్ బాబు మరియు జిల్లాకు చెందిన ఇతర జడ్పీటీసీలు, భక్తాదులు పాల్గొన్నారు.

## రసాయనాలతో సాగు చేసే వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే మేలు



**చెన్నూరు మేజర్ న్యూస్:** రసాయనాలతో సాగు చేసే వ్యవసాయ కంటే ప్రకృతి వ్యవసాయమే ఎంతో మేలని వ్యవసాయ అధికారి శ్రీదేవి, ఏపియం గంగాధర్ ఏపీసీఎన్ఎఫ్ పిఆర్పి మేరీ లు అన్నారు. శనివారం మండలంలోని బయనపల్లి గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్రిమి సంహార రసాయన మందులు లేని ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయడం ద్వారా ఎలాంటి లాభాలు సంబంధించిన ఏ ఏ పద్ధతులు అవలంబించాలి వంటి విషయాలపై అవగాహన కల్పించారు. బయనపల్లికి చెందిన సాలమ్మ అనే మహిళా రైతు పొలంలో ఏర్పాటు చేసిన ఏటీఎం మోడల్ ప్రకృతి వ్యవసాయం సునీత అనే మహిళా రైతు పొలంలో వేసిన ఏ- గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ పంటలను ఏపీసీఎన్ఎఫ్ పిఆర్పి మేరీ,యూనిట్ ఇంచార్జి వెంకటయ్య ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శనలో భాగంగా వ్యవసాయ అధికారిణి శ్రీదేవి,ఎపియం గంగాధర్ మండల సమాఖ్య ఒబిలు శివనాగలక్ష్మీ కమలమ్మ లు సదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకెళ్లే ప్రక్రియలో భాగంగా క్రిమి సంహారక రసాయన మందులు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులు కాషాయాల ద్వార వేసిన ఆకుకూరలు,కూరగాయలు, తీగజాతి,దుంప జాతికి చెందిన పంటలు (వంగ,బెండ, గోంగూర,మిరప టొమోటో, కొత్తిమీర,పాలకూర,తోట కూర, చిక్కుడు, గోరుచిక్కుడు,కాకర,మెంతికుర,బంగాళాదుంప, క్యారెట్,ముల్లంగి,బంతి పూలు)పంటలు వేసి నిత్యం రైతుకు15 రోజుల నుండి 365 రోజులు ఆదాయం వచ్చే లాగా ఏటీఎం ఏ గ్రేడ్ మోడల్ పంటలు వేయడం చాల బాగుందని రైతులకు సూచించారు. అలాగే తెగుళ్లు, చీడలు,రాకుండా ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలో వ్యవసాయ అధికారి శ్రీదేవి తెలిపారు.



## వీధి కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలంలోని స్థానిక నల్ల చెరువు పల్లి గ్రామంలో వీధి కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి చెందాయి. బాధితుడు టీ .గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం శుక్ర వారం రాత్రి పాక లో గొర్రెలను ఉంచాడు. శనివారం ఉదయం తెల్ల వారు సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 20 గొర్రె పిల్లలు మృతిచెందగా, మరో 10 తీవ్రంగా గాయపడ్డాయి. ఈ విషయమై స్థానిక వైస్ ఎంపీపీ రామిరెడ్డి నరసింహా రెడ్డి అధికారులకు సమాచారం అందించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. మృతిచెందిన 20 గొర్రె పిల్లల విలువ రూ. 2 లక్షల వరకు ఉంటుందని వాపోయాడు. తనకు న్యాయం చేయాలి అని అధికారులను కోరారు. గ్రామంలో కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మున్సిపల్ అత్యవసర సమావేశం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగింది. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సభా భవన్లో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావే శంలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు రాటిఫై చేస్తూ 56 అంశాలతో కూడిన అజెండాలోని అంశాలను సభ్యులు ఏకగ్రీవం గా ఆమోదించారు. ఈ సంధర్భంగా మున్సిప ల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అజెండాలో అభివృద్ధి పనులు పెట్టడం జరిగిందన్నారు. ఆయా పనులకు సోమవారమే వర్క్ ఆర్డర్లు ఇవ్వమని అధికారులకు చెప్పడం జరుగుతుందన్నారు. ఆయా వార్డులలో అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేయించుకోవాల్సిన బాధ్యత కౌన్సిలర్లకు ఉందన్నారు.

# దేశానికి ఆదర్శంగా వాలంటరీ వ్యవస్థ



### వాలంటీర్ల సేవలు చిరస్మరణీయం – రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** దేశానికి ఆదర్శం జగనన్న ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ అని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కొనియాడారు. మండలకేంద్రమైన సిద్ధవటం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి వాలంటీర్లకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకల సందర్భంగా సిద్దవటం మండలం లోని ఒక్కో వాలంటరీకి రెండు జతల చొప్పున సిద్ధవటం మండలంలోని 205 వాలంటీర్లకు "ఎం. ఆర్.కె. ఆర్" కన్స్ట్రక్షన్ ద్వారా ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లను నియమించినప్పటి నుండి ప్రజలకు సంక్షేమ పథకాలను గడప గడపకు అందజేస్తు న్నారని వాలంటీర్ల సేవలు చిరస్మరణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవడంలో వాలంటీర్ల కృషి ఎంతో ఉందన్నారు. కేవలం సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా కరోనా సమ యంలో ప్రజలకు మేమున్నామంటూ సహాయక చర్యలు అందించడంలో తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించి ఇంటి వద్దకే సేవలు అందించడంలో వాలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. ప్రభుత్వ సేవలు అందించడంలో వాలంటీర్లు ప్రజలకు ఎంతో చేరువ య్యారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్లు ఏకుల రాజేశ్వరి రెడ్డి, మల్లు సంజీవరెడ్డి, కో – ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, సిద్దవటం ఆసుపత్రి డైరెక్టర్ గోపాలస్వామి, జ్యోతి సర్పంచ్ ప్రతినిధి రవిశంకర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి శివారెడ్డి, యానాది రెడ్డి, వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, ఆలం చైతన్య, రావుల సుబ్బారెడ్డి, సయ్యద్ హిదాయతుల్లా, జ్యోతి లక్ష్మిరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ మేరువ బాలాజీ, మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి,జంగాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, శివశంకర్ రెడ్డి, కొంగా లక్ష్మీరెడ్డి, సుబ్బరాయుడు(బక్షు), డ్రిప్ సుబ్బారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.



## బాబు షూరిటీ- రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

### టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తుందని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి టీడీపీ– జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని పార్నపల్లి రోడ్డు నుండి రాఘవేంద్ర హాల్ వరకు బీటెక్ రవి అధ్యక్షతన టిడిపి నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో బాబుకు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ప్రతి దుకాణ యజమానుని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, రానున్న రోజులు మనవే అంటూ పులివెందుల నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తిన నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ, గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదుఅని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ రెడ్డి గా మారి ప్రజలపై మోయలేని ఆర్థికభారాన్నిమోపుతున్నారని, పరిపాలన పక్కనపెట్టి సంక్షేమ ముసుగులో అభివృద్ధిని విస్మరించారని, ఇటువంటి నియంతృత్వ పాలన గతంలో ఎన్నడూ చూడలేదని, రాబోవు ఎన్నికలలో వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలనిపులివెందులమున్సిపాలిటీ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు ఇన్చార్జులు మరియు తొండూరు శివ మోహన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు మా భాష, తూగుట్ల మధు, కొరియర్ ప్రసాద్, ఇతర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రాయచోటి నియోజకవర్గ ముస్లింల ఆత్మీయ సదస్సు ,విస్తృత స్థాయి సమావేశం



### – రాయచోటి టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముస్లింల ఆత్మీయ సదస్సు కంటి ఆసుపత్రి పక్కన ఉన్న నారాయణ కళ్యాణ మంటపం నందు ఏర్పాటు చేశామని రాయచోటి తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోఏర్పాటు చేసిన మీడి యాసమావేశంలో ఆయన మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో యువత బీసీ ఎస్సీ ఎస్టీలు మైనార్టీ ల భవిష్యత్తుఅంధకారం లో వెళ్లిపోయిందని కావున తటస్తులు మేధావులు ప్రతి ఒక్కరూ మేల్కొనాలని తెలియజేశారు. లేనియెడల రాష్ట్రం గుండాల రాష్ట్రంగా మారిపోతుం దని తెలియ జేశారు. ఈ సమావేశానికి. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శాసనమండలి చైర్మన్ షరీఫ్ హాజరవుతున్నారు అన్నారు.అందుకే ఈ తుగ్లక్ పరిపాలనకు చరమగీతం పాడాలని కోరారు ఈ నెల 18 తేదీన జరగబోయే ముస్లిం ల ఆత్మీయ సదస్సురాయచోటి నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున్న ముస్లిం సోదరులు , రాయచోటి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా పట్టణ అధ్యక్షులు బొనమల ఖాదర్ వలీ ,రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి సర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు

## జగన్‌కు అంగన్వాడిల ఉసురు తప్పక తగులుతుంది

### రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న నిరువధిక సమ్మెను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ వారిని లెక్కచేయకుండా చేయడంతో వారి ఉసురు తప్పకుండా తగులుతుందని రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు మేడా విజయ్ శేకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నిర్వహిస్తున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగమే ఈ వేతనాలు డిమాండ్ల సమస్య అని వాటినే నెరవేర్చ కుండా ఇలా అంగన్ వాడి మహిళలను రోడ్డు పైకి రానివ్వడం ముఖ్య మంత్రికె సరిపోతుందా అని విమ ర్శించారు. రానున్న ఎన్నికలలో మహిళలే తమ ఓటుతో జగన్మోహన్ రెడ్డికి సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలు గున్నర సంవత్సరం పూర్తి అవుతున్నప్పటికీ అంగన్వాడి లకు ఇచ్చిన హామీ వేతనాల పెంపు ఇంతవరకు చేయకపో వడంతో వారురోడ్డుపైకిరావడంలో తప్పేముంది ముఖ్య మంత్రి పట్టించుకోని ఉండి వారికి వేతనాలు పెంచి ఉంటేవారురోడ్డుపైకిఎందుకు వస్తారని విమర్శించారు. సంక్షేమ పథకాలు అంటే కేవలం బటన్ నొక్కడంకాదనిఇచ్చినహామీలను మొదట నెరవేరుస్తూ వాటితో పాటు అభివృద్ధి కూడా చేసినప్పుడే ప్రజలు తమకు బ్రహ్మరథం పడతారని అన్నారు. ప్రభుత్వం మూసుకున్నప్పటికీ తన పదవి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ సభ నిర్వహించి ప్రజలకు ఏమికావాలి అని ముఖ్య మంత్రి మాట్లాడిన పాపాన పోలేదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## కరాటే మాస్టర్ డాక్టర్ సురేష్‌ను వరించిన డబ్ల్యూకేఎంఏ అవార్డు

### – గవర్నర్ తమిళసై చేతుల మీదులుగా ప్రదానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఏ.ఆర్.సురేష్ శనివారం చెన్నైలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ చేతుల మీదుగా డబ్ల్యూకేఎంఏ అవార్డు అందుకున్నారు. చెన్నై వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుబాలమురుగన్‌మాట్లాడుతూ కరాటేలో దేశ,విదేశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ బహుమతులు సాధించడంలో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన పాత్ర పోషిస్తోంద న్నారు. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లోసురేష్ ప్రతిభకనబరిచారన్నారు. దీంతో ఆయన్నుడబ్ల్యూకే ఎంఏ అవార్డువరిం చిందన్నారు. ఈనేపథ్యంలో చెన్నై లోనిఓహెూటల్ నం దుడబ్ల్యూకేఎంఏ ఎక్సలెన్సీ అవార్డును గవర్నర్ చేతుల మీదుగాఅందు కున్నారన్నారు. ముఖ్యంగాకరాటేలో ఎంతో మంది ప్రతిభా వంతులను తయారు చేసిమాస్టరుగాపేరుతెచ్చుకున్నారనికొనియాడారు. కాగా సురేష్ కుఅవార్డు రావడంపైకరాటేమాస్టర్లు,రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు ,ప్రముఖులు,మేధావులు,ప్రజలుహర్షంవ్యక్తంచేస్తూశుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దచెప్పలిలో వ్యక్తి ఆత్మహత్య



**కమలాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన ప్రతాప్ (31) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ హృషి కేశవరెడ్డి తెలిపారు. శనివారంఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రతాప్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించి మరణానికి గల కారణాలను విచారిస్తున్నట్లు తెలిపిన పోలీసులు, మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు..

## అంగన్వాడీల సమ్మెకు పుట్టా సుధాకర్ యాదవ్ మద్దతు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు టిడిపి మైదుకూరు ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు,రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ కార్యాలయం ముందు గత ఐదు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈరోజు సాయంత్రం పుట్టా సుధాకర్ యాదవ్ అంగన్వాడీ కార్యకర్తల వద్దకు చేరుకొని సంఘీభావాలు ప్రకటించి ప్రసంగించారు. ఈ సందర్భంలో టిడిపి మండలాధ్యక్షులు సుబ్బారెడ్డిసిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్‌ఎద్దురాహుల్,టిడిపి నాయకులునాయకులు జయరాం నాయుడు, పూజా శివయ్య ,సుధాకర్ అంగన్వాడి నాయకులు అనురాధ, మంజుల, ప్రభావతి, అన్నపూర్ణ, శ్రీదేవి ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైకాపా వాతల ప్రభుత్వంగా తయారైంది



– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని వైకాపా వాతల ప్రభుత్వంగా తయారైందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి తన పేరును బాదుడు రెడ్డిగా, దంచుడు రెడ్డిగా మార్చుకుంటే సమంజసంగా ఉంటుందన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే పన్నులు, ఛార్జీలు, ధరలు పెంచమని, ఇంకా తగ్గిస్తామని ఎన్నికల ముందు జగన్ చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ మాట తప్పడం శోచనీయమన్నారు. ఏరు దాటినంత వరకు ఓడమల్లన్న, దాటాక బోడిమల్లన్న అన్నట్లుంది జగన్ వైఖరిని తులసిరెడ్డి తప్పుబట్టారు. గడిచిన పాలనలో 3 సార్లు విద్యుత్, ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచారని, పెట్రోల్, డీజల్, ఇసుక, మద్యం, ఆస్తిపన్ను, చెత్తపన్ను, ఓటిఎస్, మీ సేవ రుసుం, రిజిస్ట్రేషన్ చార్జీలు, వాహన పన్ను తదితర వాటిపై అదనపు భారం మోపి ప్రజల నడ్డి విరిస్తోందని వైకాపా ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అమ్మఒడి, ఆసరా, చేయూత పథకాల ద్వారా ప్రజలకు గోరంత ఇచ్చి, బాదుడు కార్యక్రమం ద్వారా కొండంత లాగేసుకుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీకి వాతలు పెట్టి ఓడించడమే పరిష్కారమని తులసిరెడ్డి అన్నారు

# టిడిపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమన్యాయం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్** : టిడిపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారంబాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 35 వరోజు మున్సిపల్ పరిధిలోని 38 వార్డ్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన ముందస్తు మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రంలో పేదలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీ రామమూర్తి, పాణ్యం సుబ్బారాయుడు, ఇట్టే సునీల్ కుమార్, ఇట్టే సుజాత, గంజికుంట అంజనేయులు, ఇట్టే రామకృష్ణ, ఇట్టే చౌడమ్మ, ఇట్టే జయ శంకర్, సుధాకర్, వెంకటేష్, తేజ, యశ్, పల్లా శేషయ్య, వెంకట సుబ్బయ్య, గంజి కుంట నాగ దాసు, ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు

ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

**చెన్నూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు కృతజతలు తెలిపారు. దాదాపు25 సంవత్సరాలుగా ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న ఎంపీడీవోల సీనియారిటీ సమస్యలు పరిష్కరించి కొత్తగా 51 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేసి 250 మందికి పైగా ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. అంతేకాకుండా కొత్తగా ఏర్పాటు చేసిన 26 డివిజన్లలో 26 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేయాలని కోరగా అంగీకరించి క్యాబినెట్‌లో ఆమోద ముద్ర తెలిపినందుకు సచివాలయంలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఏపీజీఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి,గ్రూప్ -1 అధికారుల సంఘం నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేష్,భార్గవి తదితరులు ఉన్నారు.



# దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆసరా

ఎలక్ట్రికల్ సైకిళ్లు, వీల్ చైర్లు ఉపకరణాలు పంపిణీ – సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తాం – ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి..



ఎలక్ట్రానిక్ సైకిళ్లు, వీల్ చైర్స్ అందిస్తున్న ఎమ్మెల్యే..

**కమలాపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగుల పట్ల ఆధార అభిమానంతో వారికి కావలసిన ఉపకరణాలను అందించడం శుభ పరిణామం అని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు మంజూరైన బ్యాటరీ ట్రై సైకిళ్లు ,వీల్ చైర్లు వంటి ఉపకరణాలను పంపిణీ చేశారు .1203మందికి12రకాల ఉపకరణాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు మనోధర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంచే విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా ఈ ఉపకరణాలను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన ట్రై సైకిల్లు వీల్ చైర్ లను అందించడం జరుగుతుందని కమలాపురం నియోజకవర్గం లోనే దివ్యాంగులకు అత్యధికంగా ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో 6009 మంది దివ్యాంగులకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నిధుల కింద ఆరు కోట్ల రూపాయలతో ఈ ఉపకరణాలను పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. కమలాపురం నియోజకవర్గానికే కోటి 10 లక్షలతో ఈ ఉపకరణాలు మంజూరయ్యాయి అన్నారు. గతంలో ఎక్కడలేని విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దివ్యాంగులకు సహకారం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ తోడ్పాటులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కారం చేశారు, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఉద్యానవన శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి యదు భూషణ్ రెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల పట్ల సమానమైన భావం మానవత్వంతో చూడాలన్నారు, ఇంత పెద్ద ఎత్తున దివ్యాంగులకు ఈ ఉపకరణాలు అందించడం హర్షణీయమన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎంపీపీ భారతి, జడ్పిటిసి సభ్యులు సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, కమలాపురం ఎంపీడీవో జ్యోతి, వల్లూరు ఎంపీడీవో జయశ్రీ, వైసిపి మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మేరీ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్లా శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ఎస్సీపుల్లారెడ్డి,టిసిసి రాజుపాలెం సుబ్బారెడ్డి, సాదిక్, మర్రి సుబ్బన్న, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజలకు సంక్షేమ పథకాలే ముఖ్య ఉద్దేశం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు గాంధీజీ విధంగా చూడాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు శనివారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని ప్రతి మన మండలం దిగువ కలవటాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారుపెద్దముడియం మండలం దిగువ కల్వటాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి . అనంతరం అర్హులైన పేదలకు 36 డికేటీ భూమి పట్టాలను ప్రతి ఇంటికి తిరిగి లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్నారని అన్నారు ఈ సంక్షేమ పథకాల వల్ల పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఎప్పుడు ప్రజలతో కలిసి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివ కృష్ణ రెడ్డి, కన్వీనర్ శివారెడ్డి, ఉలవల భరత్ రెడ్డి, సింగం సుధాకర్ రెడ్డి,వెంకటేశ్వరెడ్డి, అక్కంరెడ్డి శేఖర్ రెడ్డి,సర్పంచ్ కృష్ణయ్య, తలారి మహేష్, లక్ష్మి రెడ్డి, భీమగుండం పుల్లయ్య వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు, డీకేటి పట్టాలు పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య మే ప్రభుత్వ లక్ష్యం

ఇడమడకలో వైయస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం – ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** పేదలకు వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను నూతన భవనమును ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలను తీసుకువచ్చి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదలకు వరం లాంటిదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో ముందు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు 90 శాతం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చారనితెలిపారు. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్య మంత్రి కావడం తథ్యమని ఆయన తెలిపారు. జనవరి ఒకటో తేదీ నుంచి పింఛన్లు 3000 రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు .భారత దేశంలోనే ఏకైక రాష్ట్రం 3 వేల రూపాయలు పింఛన్ అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు .ప్రజల దగ్గరికె పరి పాలన, సచివాలయ వ్యవస్థ ప్రతి సచివాలయం నందు పదిమంది ఉద్యోగస్తులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో మండలాలకి అంతా కలిసి ఒక వ్యవసాయఅధికారిఉండే వారిని, ప్రస్తుత ప్రతి సచివాలయానికి ఒక వ్యవసాయ అసిస్టెంట్ పని చేస్తున్నారని తెలిపారు. వైయస్సార్ ప్రభుత్వ హెల్త్ సెంటర్‌నందు40రకాల పరీక్షలు నిర్వహిస్తారని, 110 రకాల మందులు పంపిణీ చేస్తారని తెలిపారు . గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే రఘురామి రెడ్డి తెలిపారు. అనంతరం ఇడమడక గ్రామానికి చెందిన పదిమందికి, నారాయణపల్లె గ్రామానికి చెందిన 6 మందికి ఇంటి స్థలం పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ,ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ,జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, ఎంపీడీవో జగదీశ్వర రెడ్డి , పంచాయతి రాజ్ డి ఈ మల్లేశ్వర్ రెడ్డి ,ఏ ఈ సుబ్రహ్మణ్యం, మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, సర్పంచులు గుర్రాల రమణమ్మ ,ఎం నరసింహారెడ్డి సచివాలయ కన్వీనర్లు నగిరి, శ్రీకాంత్ కడ్డీల నాగరాజు, గుర్రాల రామమునిరెడ్డి గుర్రాల ముని రెడ్డి (సన్న), శ్రీనివాసులు యాదవ్, వైకాపా నాయకులుకోగటంవీరారెడ్డి, రాజుపాలెం మహబూబ్ షరీఫ్, తుమ్మల వెంకటరెడ్డి( చిన్న),వివి స్వామి, చిరాకి గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి : కాంగ్రెస్ పార్టీ డిమాండ్



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** .రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారానికి5వరోజు చేరుకుంది. ఈ సందర్భంగా కడప అర్బన్, గ్రామీణ ప్రాజెక్టు కార్యాలయాలు ఎదుట నిరసన తెలుపుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రితమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలతోపాటు సామాన్య జనాన్ని కూడా ముఖ్యమంత్రి మోసం చేశారని విమర్శించారు. సిబ్బందిని వేదిస్తున్నారని, అసలు విధులు పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాలకు వెళ్ళమంటు న్నారని, వారికి గట్టి సమాధానం చెప్పాలని సూచించారు. తాము ఆడవాళ్ళం కాదు మహాశక్తు లమని గుర్తించేలా చేయాలన్నారు. తనకు మించిన మహిళా పక్షపాతి మరెవరు లేనట్టు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన జగన్ అదే మహిళలు తమ సమస్యల ను పరిష్కరించాలని పలుమార్లు రోడ్డు ఎక్కి నిరసన తెలుపుతున్నా ఆందోళన చేస్తున్నా కనీసం వారి సమస్యలు ఏంటని అడిగిన పాపాన పోలేదు.... వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టగానే 2019 జూన్ లో అంగన్వాడీ కార్యకర్తల వేతనాన్ని రూ.1000 రూపాయలు చొప్పున పెంచింది. దీంతో వారి వేతనం 11,500 చేరింది. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడంలో ఆరితేరిపోయిన జగన్ అంగన్వాడీలకు రూ.1000 పెంచి వారికి ఇచ్చే సంక్షేమ పథకాలకు ఎసరు పెట్టారు. రూ.1000 పెంపుతో గ్రామీణ ప్రాంతాల్లోని అంగ న్వాడీ కార్యకర్తల వేతనం నవరత్నాల పథకాల అమలకునిర్దేశించినరూ.10,000 ఆదాయ పరి మితి నిబంధనను దాటిపోయింది. దీంతో సంక్షేమ పథకాలు వారికి వర్తించకుండా చేశారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూతతో పాటు ఒంటరి, వితంతు, దివ్యాంగ పింఛన్లు తీసేశారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్వాడీ కేంద్రాలుంటే అం దులో సుమారు 46,899 కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఇక్కడ పనిచేసే కార్యకర్తలకు సంక్షేమ పథకాల్లో కోత పడింది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారం పెట్టాలని ఆదేశించే వైకాపా ప్రభుత్వం... మెనూ చార్జీలుపెంచాలనిఅంగన్వాడీలు గగ్గోలు పెడు తున్న పట్టించుకోవడం లేదు. నిత్యవసరాల ధరలు ఏటికేడు రెట్టింపు అవుతున్నాయి. లబ్ధిదారుల సంఖ్యను బట్టి సరాసరి ఒక్కో అంగన్వాడి కేంద్రా నికి నెలకు రూ.1500-2000 వరకు వంట ఖర్చు వస్తుందని వారు చెబుతున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది. గ్యాస్ బండ భారము అంగన్వాడీ కార్యకర్తల పైనే వేస్తోంది. రోజుకు గర్భిణీలు, బాలింతలకు ఒక్కొక్కరికి రూ.1.75 పైసలు, 3-6 ఏళ్లలోపు చిన్నారులకు 50 పైసల చొప్పున ప్రభుత్వం గ్యాస్ వినియోగానికి చెల్లిస్తోంది. కొన్ని కేంద్రాల్లో కార్యకర్తలకు గ్యాస్ పై నెలకు రూ.500-800 వరకు చేతి నుంచి పడుతోంది. అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యూటీని వర్తింపజేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చింది. దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాలనిఅంగన్వాడీలు విన్నవిస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన లేదు. పదవీ విరమణ చేసిన కార్యకర్తలకు గత ప్రభుత్వంలో రూ. 50,000 ఇచ్చేవారు దాన్ని రూ.5 లక్షలకు పెంచాలని వారు కోరుతున్నారు. కానీ ఇప్పటికే పదవీ విరమణ చేసిన చాలా మందికి రూ.50 వేలు కూడా ఇవ్వ లేదని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులుమామిళ్ళబాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థుల శాస్త్ర పరిశోధన,సాంకేతిక,రంగాలలో

# అభివృద్ధికి ప్రోత్సాహంగా సైన్స్ ఫెయిర్ సమావేశం విజయవంతం



**కాశినాయన మేజర్ న్యూస్ :** కాశినాయన మండలం నరసాపురం గ్రామంలో ఉన్నటువంటి జడ్పీహెచ్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సైన్సు ఫెయిర్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే హై స్కూల్ లో చదువుతు న్నటువంటి విద్యార్థి విద్యార్థులో జాతి కుల మత లింగ వర్గ వర్ణ బేధాలు లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడంవల్ల విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక, పరిశోధన, రంగాలలో చిన్న నాటి నుంచి ఆసక్తి పెంపొందించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఏది ఎందుకు వారి ఆత్మవిశ్వాసంతో అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు నర్సాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ అయి నటువంటి ఏ కొండిశెట్టి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్అయి నటువంటినిర్మల, స్కూలు ఉపాధ్యా య బృందం వెంకటసుబ్బయ్య, ఏ రమణయ్య మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలో విద్యనభ్యస్తు నటువంటి విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిశోధనా రంగాలలో నైపుణ్యం ఉండాలని వాటికోసం తప్పకుండా మా బి వెంకట సుబ్బారెడ్డి పదవ తరగతి ఉపాధ్యాయ బృందం నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ అయినటువంటి కొండిశెట్టి సభా ముఖంగా తెలియజేశారు అంతేకాకుండా విద్యా ర్థులు కూడా తమ పరిశోధన ద్వారా మాన వాళి అభివృద్ధికి పాటు పడేలా కష్టపడాలన్నారు. విద్య అవకాశాలు వసతులు ఎలా ఉన్నా గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. అత్యంత పేద కుటుంబం లో పుట్టి చాలా కష్టపడి చదువుకొని మెసేజ్ మాన్గా ఎదిగి ఆ తర్వాత ఈ దేశానికి రాష్ట్రపతి అయినటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మనందరికీ స్ఫూర్తిదాయకం అని విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా అంతేకాకుండా ఈసభలోపాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మరెన్నో ఇలాంటి అద్భుతమైనటువంటి సమావేశాలను ఏర్పాటు చేస్తామని సభాముఖంగా తెలియజేశారు ఇంతటి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతంగా నివర్తించినటువంటిమాపదవ తరగతి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ఆశీస్సులు తెలియజేస్తున్నాను విద్యార్థులు కూడా కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు



# అంగన్వాడీల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** అంగన్వాడి కేంద్రా ల్లో పనిచేసే టీచర్లు ,ఆయాల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ డిమాండ్ చేశారు . శనివారం రోజు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ధర్నా నిర్వహిస్తున్న కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన వారితో కలిసి ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐసిడిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది అని ఆయన గుర్తు చేశారు. ఈ పథకానికి ఆయు వుపట్టు లాంటి అంగన్వాడి టీచర్లు, ఆయాలను , మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి వైకాపా ప్రభుత్వం విస్మరిం చడం దుర్మార్గ మని ఆయన అన్నారు. అధికారం లోకి రాక ముందు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు తెలంగాణ రాష్ట్రంలో కంటే వెయ్యి రూపా యల జీతం ఎక్కువ ఇస్తామని నమ్మబలికిన వైకాపా ప్రభుత్వం మాట తప్పం మడమ తిప్పం అని చెప్పి, నేడు అధికా రంలోకి వచ్చిన తరువాత , కనీసం తెలంగాణ రాష్ట్రంఇచ్చేంత జీతమైన అంగన్వాడీల కార్య కర్తలకు ఇవ్వకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. నేటి అవసరాల దృష్ట్యా వారి జీతాలను సుప్రీంకోర్టు చెప్పిన విధంగా 26వేల రూపాయలు పెంచి ,వారి యొక్క మిగతా డిమాండ్లను కూడా నెరవేర్చి వైకాపా పార్టీఇచ్చిన హమిని, నిలబెట్టు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ,కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సలీం ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో గిఫ్ట్ స్కీమ్‌లు



గిఫ్ట్ స్కీములను అందిస్తున్న ఆర్టీసీ డిఎం ప్రవీణ్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నుండి తాడిపత్రి వెళ్లే ఆర్టీసీ బస్సులో గిఫ్ట్ సిమ్ లో బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ ప్రవీణ్ తెలిపారు శనివారం జమ్మలమడుగు నుండి తాడిపత్రి వెళ్లే బస్సులో టికెట్ వెనకాల టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి గిఫ్ట్ స్కీములను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.జమ్మలమడుగు డిపో నందు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ ఆధ్వర్యంలో01.09.2023తారీకు నుండి జమ్మలమడుగు - తాడిపత్రి రూట్నందు అమలు చేయబడిన " గిఫ్ట్" స్కీమ్ లో భాముగా 16.12.2023 తారీకునలక్కీడిప్పులోగెలుపొందిన ప్రయాణికులకు బహుమతులు ఇవ్వడ మైనది వారి వివరములు: 1. మొదటి బహుమతి శ్రీ కె పెద్ద గురివి రెడ్డి, చిన్నకోమెర్ల. 2. రెండవ బహుమతి శ్రీమతి గురు పుష్ప జమ్మలమడుగు. 3. మూడవబహుమతిటి.ప్రసాద్‌బాబు జమ్మలమడుగు.జమ్మలమడుగు మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు జమ్మలమడుగు - తాడిపత్రి రూట్ నందు గల బస్సుల లో ప్రయాణము చేసి , మీ ప్రయాణము అయిపోన తరువాత మీయొక్క టికెట్ వెనకాల మీ పేరు మరియు ఫోన్ నెంబరు రాసి బస్సులో గల గిఫ్ట్ బాక్స్ నందు వేసి లక్కీ డిప్పు నందు మీరు కూడా బహుమతులు అందుకునే సదవకాశమును వియోగించు కోవలెను అని కోరుచున్నాము.డిపో మేనేజర్, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని ఎంపీపీఎస్ రెండవ వార్డులో ఉన్నటువంటి భవిత కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచం దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రం అనేది దివ్యాంగులకు ఒక వరం లాంటిదన్నారు. పాఠశాలలో ప్రతి పిల్లవాని పేరు నమోదు చేసి భవిత కేంద్రానికి పంపాలని సూచించారు. పిల్లలకు ఉపకరణాలు వివిధ రకాలైన అలవెన్సులు సమగ్ర శిక్షణ, వారిలో మనం బోధించు మంచి ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సమాజం దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడకుండా ఆదరించాలన్నారు. సమాజంలో వాళ్ళకంటూ ఒక గౌరవం, ప్రత్యేక స్థానం కల్పించాలని అన్నారు. చదువుతోపాటు వీరిలో ఉన్నటువంటి నైపుణ్యాలు వెలికి తీసి, వాటిని గుర్తించి వాటికనుగునగా విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులురవికుమార్,నిర్మలవారి యొక్క సేవలు అందరు సద్వినియోగం చేసుకునేలాతల్లిదండ్రులుసహకరించాలనితెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త కేశవరెడ్డి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,మస్తాన్ ఉపాధ్యాయురాలు నాగమణి, ఐఆర్టి రవికుమార్, నిర్మల ఎమ్మార్జీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకం

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు సి.సి రెహనా తెలిపారు. శని వారం పెద్దముడియం మండలంలోని పెద్ద పసుపుల గ్రామంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు మహిళ సమైక్య సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలోసంఘసభ్యులు,గ్రామసమాఖ్యసభ్యులు,వివోఏ లో పాల్గొన్నారు.





## ఆమోదయోగ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం

**– నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఎం.ధనలక్ష్మీ వెల్లడి**

**మదనపల్లె,మేజర్న్యూస్ :** అందరికీ ఆమోద యోగ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యమని మదనపల్లె నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఎం.ధనలక్ష్మీ పేర్కొన్నారు.ఇటీవల ఎన్నికల కమిషన్ రెండు రోజులపాటు ఓటరు జాబితాలో సవరణలకు అవకాశం కల్పించింది. అందులో భాగంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు దీనిపై అవగాహన కల్పించింది లోపాల సవరణ అనంతరం ఓటరు జాబితాలని పరిశీలించడానికి ఒక్కో నియోజక వర్గానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు.డిపిఓ ధనలక్ష్మిని మదనపల్లి నియోజకవర్గం పరిశీలకులుగా నియమించింది. ఇందులో భాగంగా ఆమె శని వారం మదనపల్లి పట్టణంలోని దేవాలయం వీధి పోలింగ్ బూతు, గ్రామీణ ప్రాంతమైన చిప్పిలి పోలింగ్ బూతులలోని ఓటర్ జాబితాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైందన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికిరాజ్యాంగం ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా కల్పించిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు, బిఎల్వోలు మార్పులు, చేర్పులు అనంతరం పకడ్బందీ ఓటర్ జాబితాను రూపొందించార న్నారు.అయితే ఇంకా ఏమైనా లోపాలు ఉన్నచో వాటిని సరిదిద్ది ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునేలా చూస్తామన్నారు.

## పీలేరులో కాలువలు నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరులో ఆధునిక పద్ధతిలో కొత్త కాలువల నిర్మాణం శనివారం ఒకటో వార్డు రెండో వార్డు మూడో వార్డులలో సుమారు 1500 మీటర్లు గల పనులనుపార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి శ్రీ జీవి శ్రీనాథ్ రెడ్డి పీలేరు ఎంపీపీ సతీష్ రెడ్డి సహకారంతో పీలేరు గ్రామపంచాయతీ నిధులతో మన సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఆధ్వర్యంలో కొత్త కాలువల నిర్మాణం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి యువ నాయకులు ఎంపీ పిఆర్ఓ ఉదయ్ కుమార్ , మైనారిటీ జనరల్ సెక్రెటరీ హుమయూన్ , నరేష్ రెడ్డి ఈవో ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను వెంటనే పూర్తి చేయాలి

**సయ్యద్ మెహతాజ్ బేగం**

**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుంచి గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీసం ఉద్యోగ భద్రత పటిష్టంగా లేదు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదు, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు, రకరకాల యాప్లు తెచ్చి అంగన్వాడీలకు పని భారంపెంచారు.సెంటర్లను బలోపేతం చేయడానికి సరిపోను నిధులు కేటాయించకుండా లబ్ధిదారులకి నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారు. కొత్తగా గర్భిణీలు బాలింతలకు స్పేస్ యాప్ తీసుకొచ్చారు ఫోన్లు పని చేయకపోయినా సిగ్నల్ లేకపోయినాఅమలుచేయాలని అధికారులు అంగన్వాడీలను మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎం యస్ కె, ఎం ఆర్ ఓ, ఎం డి ఓ రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదు. అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మార్చి20నశాసనమండలిలో ఐసిడిఎస్మంత్రిఇచ్చినహామీ నెరవేరలేదు. అంగన్వాడి వర్కర్ల కనీస వేతనాలు 26000 ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచాలి, రాష్ట్రంలో అంగన్వాడీ లందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలి, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి, పెండింగ్ లో ఉన్న అద్దెలను వెంటనే చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి ప్రీస్కూల్ బలోపేతం చేయాలి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ మెహతాజ్ బేగంతో పాటు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.



## పోరుమామిళ్ల మండలంలో పల్లె పల్లెకు రితేష్ అన్న పాదయాత్ర కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పల్లెపల్లెకు రితేష్ అన్న పాదయాత్ర కార్యక్రమం శనివారం పోరుమామిళ్ల మండలంలోని చిన్నాయపల్లె క్యాంపు నుండి అగ్రహారం, సిద్దవరం, మనగానపల్లె, చల్లగిరి గెల దేవాలయం, చల్లగిరిగెల గ్రామము, కృష్ణంపల్లి, వెంకటాపురంఈ గ్రామాలలో సాగింది. మండలంలోని ప్రజలు అడుగడుగునా సాదర ఆహ్వానం పలికారు. ప్రజలు గ్రామ గ్రామాన జేజేలు పలుకుతూ పూలమాలలతో శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న కొండ కృష్ణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నగరి భైరవ సీతార వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి

**పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు అవసరం – ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటి రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 400 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందిస్తే పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. అదృష్టాన్ని నమ్ముకుంటే కోటీశ్వరులు కాలేరని, విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదువు కుంటేనే ఆ చదువే వారిని కోటీశ్వర్లును చేస్తుందని చెప్పారు. విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ఫోన్లకు, టీవీలకు పరిమితం కాకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు.ఇంటిదగ్గరతమ పిల్లల నడవడికను విద్యార్థులు జాగ్రత్తగా గమనించాలన్నారు. మార్చిలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జీ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉత్సహ భరితంగా టెన్నికాయిట్ ఎంపికలు

**– ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకట సుబ్బయ్య**

**చెన్నూరు మేజర్న్యూస్:** రాష్ట్రస్థాయి పురుషుల మహిళల ఎంపిక కార్యక్రమం ఉత్సహ భరితంగా సాగాయి.. కడప నగరం లోని నిహార్ స్కిల్ ఎడుకేషన్ ప్రాంగణం లో ఈ ఎంపిక కార్యక్రమాలు ఉమ్మడి టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఆద్వర్యంలో జరిగాయి.. ఈ కార్యక్రమంకు ముఖ్య అథిదిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు వ్యవహరిం చాలని కోరారు ఉమ్మడి కడప జిల్లా నుంచి వెళ్తున్న పురుష మహిళా జట్లు రాష్ట్రస్థాయిలో మంచి ప్రజలు చూపాలని ఆయన ఆకాంక్షించారు క్రీడలతో సమానంగా కెరీర్ పైన కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు.ఏంపికైన టీం లు శ్రీకాకుళం జిల్లా పలాస లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఏంపికైన వారికి శిక్షణా శిభిరం ఎర్పాటు చేసి అందులో ప్రతిభ చూపిన వారిని ఫైనల్ ఏంపికచేస్తామనిపెర్కొన్నారు.నిహారిక కంప్యూటర్స్ అధినేత ఇంతియాజ్ కబడ్డీ అసోసియేషన్ నాయకుడు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూ కళాశాలలో మానవీయ విలువల ముగింపు కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** ఏఐసిటిఈ వారు జేఎన్టీయూ పులివెందుల కళాశాలకు మానవీయ విలువలపై సదస్సును ఏర్పాటు చేయడానికి అనుమతించి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమము 12-12-2023 నుండి 16-12-2023 వరకు జరిగినది.ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి నిష్ణాతులైన ఆచార్యులు 78 మంది హాజరై వసుదైక సౌభ్రాతృత్వ సమాజ నిర్వహణకు సమసమాజఅభివృద్ధికొరకు చర్చించడం జరిగింది. సమాజంలో పెరుగుతున్న ఆధుని కతతో కూడిన ఎదుగుదల సామాజిక బాధ్యతలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, విద్యార్థులను పరిపూర్ణ వ్యక్తులుగా మానవీయ విలువలతో ఎలా తీర్చిదిద్దాలి, ప్రస్తుత సమాజంలో విపరీతమైన ధోరణలను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రకృతి పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి సరైన అవగాహన ఎలా పెంపొందించాలి అనే అంశాలపై నిష్ణాతులైన ఆచార్యుల,సలహాలు, సూచనలు ,అభిప్రాయాలను అమలుచేయడానికికావలసినమార్గాలను సుగుమం చేయడం జరిగింది.ముగింపు కార్యక్రమంలో మానవతా విలువల రీజినల్ డైరెక్టర్ ఆచార్య ప్రశాంతి, డాక్టర్ కుమార్ సంభవ్, డాక్టర్ వినమ్ చిద్రి మానవీయ విలువలను చర్చించుటకు ఏఐసిటిఈ నుండి సిఫారసుచేయబడినారు.ఈ కార్యక్రమంలోకళాశాలప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రమణారెడ్డి,వైస్ప్రిన్సిపాల్ ఎం.సూర్య నారాయణ రెడ్డి, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శేష మహేశ్వరమ్మ,వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల అధికారులకు బాధ్యత ఉందా



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల పరిషత్ సభ భవనంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చంద్ర అధ్యక్షతన జరిగింది మండల అధికారులపై ప్రజా ప్రతినిధులు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు ప్రజా పంపిణీ వ్యవస్థ లో లోసుగులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పైన ప్రజా ప్రతినిధులు నిలదీశారుముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు ఎల్.వి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నఅనేకరకాల ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వరకి ఖచ్చి తంగా చేరాలిఅంటేఅధికారులు బాధ్య తాయు తంగా పనిచేయాలని కాబట్టి ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంఊహించవద్దనిఅధికారులకు తెలియ జేశారు రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం ప్రభుత్వం వల్ల ప్రయోజనం పొంది ఉందని ఆరోగ్యఆంధ్రప్రదేశ్ సాధించడమే ముఖ్య మంత్రి జగన్ ఉద్దేశం అని విద్యార్థులలో యువకులలో క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అలాగే పింఛను పెంపు మూడు వేల రూపా యలు చేయడం కూడా జరిగిందని జరుగు తుందని ఆయన తెలియజేశారు ప్రజా ప్రతి నిధులు ఎండియు వాహనాలుచాలా చోట్ల నడవక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సభా దృష్టికి తీసుకువచ్చారు వెంటనేతాసిల్దార్ ఎవరైనా నిరుద్యోగ యువత దరఖాస్తుచేసు కుంటేవారికిమంజూరు చేయ డానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర వైస్ ఎంపీపీ సుబ్రమణ్యం రెడ్డి ఎంపీడీవోమోహన్ మాలే మార్పురం సర్పంచ్ ఈశ్వరయ్యఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సమస్యలపై చేపట్టిన నిరసన కార్యక్రమంలో శనివారం జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని, పిలవని పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. రాబోయే 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తారని ప్రజా వేదికను, అంగన్వాడి కేంద్రాల తాళాలు పోగొట్టడం ఈ సైకో ప్రభుత్వానికి చెల్లుతుందని రాబోయే ఎలక్షన్లో ఓటు అనే ఆయుధంతో ఈ సైక ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో కమలాపురం

### నగర పంచాయతీకి పూర్తిస్థాయి సిబ్బంది - ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీకి త్వరలో పూర్తిస్థాయి సిబ్బంది నియామకం జరుగుతుందని అభివృద్ధి బాటలో కమలాపురం ఉందని కమలాపురం శాసన సభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొ న్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో శని వారం చైర్ పర్సన్ మేరీ అధ్యక్షతన నిర్వహించిన నగర పంచాయతీఅభివృద్ధి పనులపై సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పంచాయతీ స్థాయిలో ఉన్న కమలాపురాన్ని నగర పంచాయతీకి తీసుకురావడం జరిగింది అన్నారు. దీంతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేసుకునేందుకు వీలు కలిగిందన్నారు. ఇప్పటికే 58 కోట్ల రూపాయలతో తాగునీటి సరఫరాకు చర్యలుతీసుకుంటున్నామని, 36కోట్ల రూపాయ లతో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరో ఎనిమిది కోట్లరూపా యలతో నీటి శుద్ధి చేయనున్నట్లు వివరించారు .రూ. 5.75 కోట్లతో రోడ్లు మరొక మూడు కోట్ల రూపాయలతో నగర పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. పనులను వేగవంతం చేయాలన్నారు. గడపగడప కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కూడా మంజూరై నట్లుఆయనచెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్మారుజోళ్ళ శ్రీనివాసులు రెడ్డి, సాహిద్లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాలని తిరుమలకి పెద్ద జూటూరు నుంచి మహా పాదయాత్ర

వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక పెద్ద జూటురు గ్రామం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి 2024 లో ముఖ్యమంత్రి కావాలని తిరుమల తిరుపతి దేవ స్థానంకుపెద్దసంఖ్యలో పెద్ద జూటురు గ్రామం నుంచి నాయకులు అభిమానులు కార్యకర్తలు శనివారం తెల్ల వారు జామునుంచి పెద్ద ఎత్తున మహా పాద యాత్ర చేపట్టారు. 5 రోజులు పాటు రోజుకి 40 కిలో మీటర్ల చొప్పున ఈ పాదయాత్ర కొనసాగుతుంది. 20 వ తేదీ తిరుమల కి చేరుకొని భక్తులు అక్కడ స్వామి వారిని దర్శించుకొని వారు మొక్కుబడి తీర్చుకుం టారు. 150మందిభక్తులు రోజుకు నలభై కిలోమీటర్ల దూరం పాటు నడుస్తా మని వారు పేర్కొన్నారు. తమ లక్ష్యం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి చేసు కోవడమే అని అందుకోసమే ఈ మహా పాదయాత్ర చేపట్టాం అని వారు అన్నారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావా లనే కోరికతో పాటు, ప్రజలంతా సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాని, ఆకాం క్షిస్తూ ఈ మహా పాదయాత్రను చేపట్టనున్నట్టుగా వారు అన్నారు. ఈ పాదయాత్రలో సీనియర్ నాయ కులు చప్పిడి విజయ భాస్కర్‌రెడ్డి,ఎంపీటీసీరామచంద్రరెడ్డి,గజ్జల వెంకటరా మిరెడ్డి,గోవిందరెడ్డి,రామాంజనేయరెడ్డి, భరత్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి,బుసిరెడ్డివిజయభాస్కర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,రాజశేఖర్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, శాంతి,రమణమ్మ,లక్ష్మీదేవితో పలువురు పాల్గొన్నారు.



## పాస్టర్లతో కలిసి సెమీ క్రిస్మస్ జరుపుకున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మునిసిపాలిటీ పరిధిలోని టౌన్ చర్చిలో జమ్మలమడుగు నియోజకవర్గం ఆరు మండలాలలోని చర్చిల పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాస్టర్లందరు సహృద యంతో తన కోసం మరియు తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ప్రార్థన చేయమని కోరారు. అనంతరం ఆరు మండలాల నుండి వచ్చిన పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేసిన తర్వాత అక్కడున్న పాస్టర్లు కూడా భూపేష్ రెడ్డి కి సన్మానం చేసి ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలవాలని ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి నెల్సన్ కుమార్, జయచంద్ర, ఫిలిప్, దేవమ్మ, నాగరాజు, ఆరు మండలాల లోని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.



# ధనుర్మాసం ప్రారంభం



**పులివెందుల మేజర్‌న్యూస్** : డిసెంబర్ 17 నుంచి ధనుర్మాసం ప్రారంభం మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. ధనుర్మా సమంతా విష్ణు పారాయణాలతోదేవాలయాలుమారుమోగుతాయి..మార్గశిరం ఈ మాసం లోనేధనుర్మాసంజరుగుతుంది.మాసాలలోమార్గశిరాన్నినేనేఅనివిష్ణు మూర్తి స్వయంగాచెప్పుకున్నారంటేఈ మాసానికి వున్న వైశిష్టత అర్ధమవుతుంది..

**మార్గశిరం విశిష్టత** మార్గశిరం అంటే మార్గాల్లో శ్రేష్టమైనదని అర్థం. మార్గంలో సాధనం అనగా ఉపాయాల్లో గొప్పది. మార్గం అనగా కర్మయోగం, జ్ఞానయోగం, భక్తి యోగం. కార్తికేయుడు, కాలబైరవుడు, దత్తాత్రేయుడితోపాటు భగవద్గీత అవతరించింది కూడా ఈ మాసంలోనే కావడం విశేషం. మార్గశిర మాసం శ్రీకృష్ణతత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మాసంలో లక్ష్మీదేవిని, నారాయణుడిని తులసితో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

**ధనుర్మాస విశిష్టత** మార్గశిర మాసంలో ధనురాశిలోకి సూర్యుడు ప్రవేశించి మకరరాశిలో సాగే కాలాన్ని ధనుర్మాసం అంటారు. విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాసోత్సవాన్ని వైష్ణవులు ఎంతో పవిత్ర మాసంగా భావిస్తున్నారు. ఈనెల 17వ తేదీ నుంచి జనవరి 14న గోదాదేవి కల్యాణంతో ముగుస్తుంది. ధనుర్మాసం మొత్తం ఆధ్యాత్మికతతో ముడిపడి ఉంది. తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగం. నెలపాటు వైష్ణవ ఆలయాల్లోవిశిష్టపూజలునిర్వహించారు. తిరుప్పావై పఠనం, గోదా కల్యాణం,ఆండాళమ్మ పూజలు నిర్వహించారు. తిరుమలలో సుప్రభాతం బదులు తిరుప్పావై పఠిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్రత ఉందో తెలుసుకోవచ్చు. జరిగే ఆగమ శాస్త్ర కైంకర్యాలలో స్థానిక ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలు కలిసిన అంశాల్లో ధనుర్మాసం ఒకటి. ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతోపాటు దరిద్రం దూరమవుతుందని భక్తుల నమ్మకం.

**గోదాదేవి ఆవిర్భావం** రోజుకు ఒక పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలు పాడి గోదాదేవి ఆ రంగనాథునిలో ఐక్యం అయిపోయింది.

**ఉత్తరద్వార దర్శన భాగ్యం** పరమ పవిత్రమైన ధనుర్మాసంలో మరో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి. ఈ రోజున అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసం ఉంటే మూడుకోట్ల ఏకాదశుల వ్రతం ఆచరించినంత ఫలితం భక్తుల నమ్మకం.

**సంక్రాంతి సంబరాలు** అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు కనబడుతోంది. ఇళ్లముందు పెద్ద పెద్ద ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దులు, కొత్త బట్టలు, సాంప్రదాయ దుస్తులు, వంటకాలు, బంధువుల రాకపోకలు ఇలా గ్రామాల్లో పండుగ వాతావరణం మారుమోగుతుంది.ఈ ధనుర్మాసం లో వచ్చే పండుగలుడిసెంబర్ 17 ప్రారంభండిసెంబర్ 18 సుబ్రమణ్య షష్ఠిడిసెంబరు 23 ముక్కోటి ఏకాదశి,గీతాజయంతిడిసెంబర్ 24 హనుమద్ వ్రతండిసెంబర్ 26 శ్రీ దత్త జయంతిజనవరి 12 వివేకానంద జయంతిజనవరి 14 భోగి,గోదాదేవి కళ్యాణం,ధనుర్మాసం ముగింపు.

## నేడు సచివాలయం వద్ద బియ్యం పంపిణీ

– తహసిల్దార్ రమాకుమారి



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని 15 సచివాలయ పరిధిలోని రేషన్ కార్డుదారులు రేషన్ బియ్యం ఇంకా ఎవరైనా తీసుకొని వారు ఉంటే నేడు గ్రామ సచివాలయాల యందు వేసిన బండిలో బియ్యం తీసుకొనిగా తహసిల్దార్ రమా కుమారి పేర్కొన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దూరు మండలంలో ఇప్పటికీ 87% మంది కార్డుదారులు రేషన్ తీసుకున్నారని ఇంకా మిగిలిన వారు నేడు ఆదివారం ప్రతి గ్రామ సచివాలయం నందు రేషన్ బండి ఉంటుందని తప్పకుండా వెళ్లి తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డుదారులు వినియోగించుకోవాలని తహసిల్దార్ రమాకుమారి తెలిపారు.

# భగవద్గీత పఠన చేపించడం గొప్ప లక్షణం

పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం – శివదర్శనానంద సరస్వతి మాతాజీ



బహుమతులు పొందిన విద్యార్థులతో అతిథిలు, మాతాజీ



భారీగా పాల్గొన్న విద్యార్థినీలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : విద్యార్థి దశనుంచే పిల్లలకు భగవద్గీత పఠన చేపించడం గొప్ప లక్షణమని శివ దర్శనానంద మాతాజీ అన్నారు. శనివారం స్థానిక రాఘవేంద్ర హైస్కూల్ నందు భగవద్గీత పఠనంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మాతాజీ మాట్లాడుతూ భగవద్గీత లోని 4 వ అధ్యాయం జ్ఞాన కర్మ సంన్యాస యోగ నందు జరిగినవి పఠన చేయడం వలన కర్మ ఫలాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త ప్రొద్దుటూరు రవీంద్ర హైస్కూల్పల్లేటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు మంచి చెడులను సంస్కారాన్ని నేర్పడం లో భాగంగా ఈ పోటీలు ఉపయోగపడ్డా య న్నారు. రాఘవేంద్ర స్కూల్ రామిరెడ్డి మాట్లా డుతూ ఈ పోటీలు స్కూల్ లెవెల్, జోన్ లెవెల్, జిల్లా లెవెల్ నందు నిర్వహించడం జరిగిందన్నారు. జమ్మల మడుగు,ముద్దనూరు,కొండాపురం జోన్లకు సంబ ంధించినవిద్యార్థులుమొత్తం 300 మంది విద్యార్థులు పోటీలోపాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో బాలాజీ హైస్కూల్ రవీంద్రారెడ్డి, వివేకానంద జూనియర్ కాలేజి డి.వి సుబ్బారెడ్డి, చల్లపల్లి స్కూల్ – రమేష్ రెడ్డి, స్లెట్ స్కూలు చంద్రహసరెడ్డి, గీతాంజలి స్కూల్ శేషారెడ్డి, భారతి విద్యామందిరము రమణయ్య, గెలుపొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు,సచివాలయ సిబ్బంది మధ్య చిచ్చుపెట్టడం సబబు కాదు

– అన్నిసంఘాలతో కలిసి అంగన్వాడీల సమ్మెకు ఉధృతం చేస్తాం – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో దాదాపు 54 వేలకు పైబడి అంగన్వాడీ కేంద్రాలు,మూతవేసి లక్ష మందికిపైబడి అంగన్వాడి వర్కర్లు, సహాయకులు, ఆయాలు అంగన్వాడీలు ఐక్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా రూ.వెయ్యి వేతనం అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి అంగన్వాడీలపై దాడులకు పూనుకుంటున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.శనివారం మదనపల్లిలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రులు అంగన్వాడీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు.బొబ్బిలి ఎమ్మెల్యే అంగన్వాడీలు మదమెక్కి సమ్మె చేస్తున్నారంటూ మాట్లాడడం సరికాదన్నారు. అధికార బలంతో అంగన్వాడీల సెంటర్లు తాళాలు పగలకొట్టి భయబ్రాంతులకు గురి చేస్తే సమస్యలు పరిష్కారం కావని అంగన్వాడీలు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పోలుసుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టీయు అనుబంధ అంగన్వాడీ సంఘాల నాయకులు చర్చలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పిలిపించి సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తున్నారని,వేతనాలు పెంచబోమని మంత్రులు చెప్పడం అంగన్వాడీలను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం మోసంచేస్తున్నారన్నారు.అంగన్వాడీలుసమ్మె విరమించి సెంటర్లు తెరవాలని లేనిపక్షంలో ప్రభుత్వం అంగన్వాడీలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పడం వల్ల ముఖ్యమంత్రి అంగన్వాడీల హామీ పట్ల మాట తప్పాడని,మడమ తిప్పాడని అందుకు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగావైసీపీప్రభుత్వాన్ని కూలదోసి మరో ప్రభుత్వం ఏర్పాటుచేయడానికిఅంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్‌యూనియన్‌జిల్లాకార్యదర్శి పి. రాజేశ్వరి,మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు మధుర వాణి, గంగాదేవీ,విజయ,భాగ్యమ్మ,సుజనా, గీతా, లక్ష్మీదేవీఅంగన్వాడీకార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

# ఎన్ని నిర్బంధాలు సృష్టించిన సమ్మె ఆగదు

ఏఐటీయుసి పట్టణ ఉపాధ్యక్షులు..ప్రసాద్ – ఐదో రోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : ఎన్ని నిర్బంధాలు సృష్టించిన అంగన్వాడిల సమ్మె ఆగదని ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షుడు ప్రసాదు స్పష్టం చేశారు శనివారం కండ్లకు గంతలు కట్టుకొని సమ్మెను కొనసాగిస్తున్నారు.5వ రోజు నుంచి సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ప్రభుత్వం తోటి చర్చలు జరిపిన విఫలమైనవి ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తిత్త అంశాలపై చర్చి జరిపి సమ్మెను విరమించుకోండి అని చెప్పి విజ్ఞప్తి చేయటం ఈ సమస్యకు పరిష్కారం కాదు అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు గ్రాడ్యుటి 5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటియుసి గా డిమాండ్ చేశారు ఎన్ని ఇబ్బందులు వచ్చినా రాజకీయ వేధింపులు కలెక్టర్ల తోటి సచివాలయం సిబ్బందిని మా యొక్క విధులలో చేయించే విధంగా వారిని పురుగుతున్నారు గతంలో ఈ సమస్య మీద మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గుర్రాలతో తొక్కించుకొని నాటి దెబ్బలు తిని అరెస్టులు పాలనప్పటికీ తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడిన విషయం సుపరిచితమే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి 12వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్వాడీలదిక సమ్మె వారిని చర్చలకుపిలిస్తేవారియొక్క డిమాండ్లను అంగీకరించి సహకరించవలసిందిగా వారు డిమాండ్ చేశారు ఈ సిఐటియు నాయకులు విజయ్అంగన్వాడీ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి నరసమ్మ నాగలక్ష్మి ప్రసన్న రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వైకాపా క్రైస్తవ అనుబంధ విభాగం జిల్లా అధ్యక్షులుగా జాన్ బాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సిపి క్రైస్తవ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా మదనపల్లె పట్టణానికి చెందిన బోనాసి జాన్ బాబు నియమితులయ్యారు.వైకాపా కేంద్ర కార్యాలయం,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 35 మంది సభ్యులతో క్రిస్టియన్ మైనారిటీ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. వైయస్సార్సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామాన్య కార్యకర్తగా, గడపగడప మన ప్రభుత్వం,ఇతర పార్టీ కార్యక్రమాల్లో జాన్ బాబు చురుకుగా పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు.ఆయన సమర్ధతను గుర్తించి పార్టీ ఈ పదవిని అప్పగించింది.ఈ సందర్బంగా జాన్ బాబు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి క్రైస్తవ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇందుకు పార్టీ అధిష్టానానికి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేసుకుంటున్నానన్నారు.జిల్లాలో క్రైస్తవ అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం - పట్టించుకోని సిబ్బంది

## - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్:** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం, రాచవేటి వారి పల్లి గ్రామ పంచాయతీ గొల్లపల్లిలో మురుగునీటి కాలువలు శుభ్రం చేయకపోవడంతోదుర్గంధంగా మారాయని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారప్రతినిధిఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం ఈ పరిస్థితిపై స్పందిస్తూ గ్రామంలో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతూ అనారోగ్యకరమైన వాతావరణంనెలకొందన్నారు.దీంతోరోగాలుబారినపడేఅవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులపై పంచాయితీ సిబ్బందికి పలుమార్లు చెప్పిన స్పందించలేదన్నారు.మురుగునీటిమధ్యస్థానికప్రజలు,పశువులురాకపోకలు సాగిస్తున్నారని,ఇప్పటికైనాపంచాయతీ పారిశుధ్య సిబ్బంది చర్యలు తీసుకోవడంతోపాటు మురుగు నీటిని తొలగించి ఆరోగ్య కరమైన వాతావరణం నెలకొల్పాలని కోరారు.



# క్యాంపస్ శుభ్రత పాటించాలి

## - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ట్రిపుల్ ఐటీ క్యాంపస్లో శుభ్రత పాటించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. శనివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జె.దీప్తి, డాక్టర్ ఏ.బిన్ని ఆధ్వర్యంలో విద్యార్థులు చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని, అందుకు అనుగుణంగా శ్రమించి దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంద న్నారు. పర్యావరణ వ్యవస్థలో మొత్తం సమతుల్యతను కాపాడుకోవడంలో మొక్కలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని, మొక్కలు పెంచి, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం సిబ్బంది, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పట్టవా




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు వైసీపీ ప్రభుత్వానికి పట్టవా అని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు, ఏఐటీయూసీ అనుబంధ రంగాలు అయిన అంగ న్వాడీలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం కూడా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అంగన్వాడీ వర్కర్లు వేతనాలు పెంచమని అడుగుతుంటే అంగన్వాడి సెంటర్ల తాళాలు సచివాలయ సిబ్బందితో పగలగొట్టి వారితో నడుపుదామనుకోవడము దుర్మార్గం ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ వేతనాలు అంగన్వాడీలకు ఇస్తానని పర్మినెంట్ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిపై ఇంతవరకు పట్టిం చుకోకపోవడం బాధాకరమని అన్నారు సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము 26 వేల రూపా యలు వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ (గ్రాడ్యుటి) కల్పించాలని (సెంటర్) బాడిగలు విపరీతంగా పెరిగిపోయాయని దానికి అను గుణంగా సెంటర్ బాడుగ 5000 రూపాయలు పెంచాలని. ( ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను) రద్దు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సంక్షేమ పథ కాలు అమలు చేయాలని ఐసిడిఎస్ కు కేంద్రం ఇటు. రాష్ట్రము బడ్జెట్ పెంచాలని. 2023,/ 24 సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికము పౌష్టికాహారం లోపము ఆకలి సమస్యలను తీర్చే విధంగా లేదు ఆహారము ఆరోగ్యము విద్య కొరకు ఐసిడిఎస్ కి ప్రవేశపెట్టిన బడ్జెట్ 20 554 కోట్లు మాత్రమే కేటాయించారు ఇది ఏమాత్రం సరిపోదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా విధానాల వలన అంగన్వాడీలు లబ్ధిదారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి విద్య వైద్యము ఖర్చులు పెరిగాయి రకరకాల యాపులు తెచ్చి ట్రైనింగ్ ఇవ్వకుండానే అంగన్వాడీల పై పనిభారం మోపుతున్నారని కనీసం అంగన్వాడి వర్కర్ చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదు పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కార్మికుల సమస్యలు పట్టించుకోని ఏ ప్రభుత్వాలు కూడా బ్రతికి బట్ట కట్టవని హెచ్చరించారు అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి అధ్యక్షులు రాణి సువార్తమ్మ నాగలక్ష్మి గీత రాజి రామసుబ్బమ్మ రాజుపాలెం సెక్టర్లో ఇందిరా లక్ష్మీదేవి పద్మ నిర్మల తదితరులు పాల్గొన్నారు టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి అంగన్వాడీలకు మద్దతు తెలిపి మన ప్రభుత్వం వస్తాది మీ సమస్యల పరిష్కరిస్తాము మా ప్రభుత్వం ఉన్నప్పుడు టీచర్కు 6000 పెంచామని ఆయాకు మూడు వేల వరకు పెంచి 7000 వేతనాలు కానీ ఈ ప్రభుత్వం అంగన్వాడికి సంక్షేమ పథకాలు ఇబ్బందులకు గురి చేస్తుందని రేషన్ కార్డు కూడా లేదు ఆరోగ్యశ్రీ కార్డు లేదు అన్ని తొలగించేసి కార్మికులను ఇబ్బందులు గురిచేస్తుంది అని అన్నారు అంగన్వాడీలకు క్యాబ్ డ్రైవర్లు ర్యాలీగా వచ్చి మద్దతు తెలిపారు.

# వైకాపా విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్ రాయల్

## - జనరల్ సెక్రెటరీలుగా రాజశేఖర్ రెడ్డి,ప్రశాంత్,గణేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజక వర్గంలోని యువకులకు వైఎస్ఆర్సిపిలో కీలక పదవులు లభించాయి.వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి మదనపల్లి నియోజకవర్గానికి చెందిన 6 మంది యువకులకు కీలక పదవులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా శనివారం అశోక్ రాయల్ ను అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అదేవిధంగా జాయింట్ సెక్రెటరీగా ఎ.రాజశేఖర్ రెడ్డి,ప్రశాంత్, గణేష్ లను నియమించారు.వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా జాయింట్ సెక్రెటరీలుగా ఎస్.షారుక్ ఖాన్,అన్వేష్ లను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసే రాజంపేట ఎంపీ,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తామని చెప్పారు.ముఖ్యంగా యువకుల్లో చైతన్యాన్ని కల్పించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి యువత,ప్రజలు మద్దతు తీసుకుంటామని స్పష్టం చేశారు.తమకి జిల్లా స్థాయి పదవులు ఇచ్చినందుకు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ భాషా,వైసిపి యువ నాయకులు డి.హర్ష వర్ధన్ రెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించాలి

## చైర్మన్ జి.శివారెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్:** శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని ఆలయ చైర్మన్ జి.శివారెడ్డి అన్నారు.మండలంలోని శివాలపల్లె గ్రామం సమీపంలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి కార్తీకమాసోత్సవాల సందర్భంగా హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని శనివారం ఉదయం చైర్మన్ జి.శివారెడ్డి,ఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయం ఒక లక్ష 9 వేల 6 వందల రూపాయలు వచ్చినట్లువారుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముమ్మడి సుదర్శన్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి,పోలు రామచంద్రారెడ్డి,ఆర్.సీ కొండా రెడ్డి,పెద్ద పుల్లయ్య,ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రామాలయానికి సిమెంట్ వితరణ

**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని దౌలాతాపురం ( షుగర్ ఫ్యాక్టరీ) గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయానికి కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి తనయులు సి కె దీన్నే జెడ్పిటిసి పి.నరేన్ రామాంజనేయులు రెడ్డి 300 బస్తాలు సిమెంట్ విరాళం అందించినట్లు షుగర్ ఫ్యాక్టరీ వైఎస్ఆర్సిపి నాయకులు నాగినేని వెంకటరమణ,సౌరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్, మహేష్ రెడ్డిలు తెలిపారు. శనివారం సాయంత్రం వారు విలేకరులతో మాట్లాడుతూ రామాలయ నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని పి. నరేన్ రామాంజనేయులు రెడ్డిని అడుగగా ఆయన సహృదయ ఎంత స్పందించి వెంటనే తొలి దశలో 100 బస్తాలు అందించడం జరిగిందన్నారు.తదుపరి పనుల పురోగతిని బట్టి మిగతా 200 బస్తాలు ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున వారు నరేన్ రామాంజనేయులు రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిత్యపూజయ్య స్వామి ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** నిత్యపూజయ్య స్వామి ఆలయ ఆవరణలో భక్తులు పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను శనివారం తొలగించినట్లు ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఛైర్మెన్ కొండారెడ్డిలు తెలిపారు. వారు మాట్లాడుతూ నిత్యపూజ స్వామి దేవస్థానానికి సంబంధించిన నవంబర్ 14వ తేది నుంచి డిసెంబర్ 11వ తేది వరకు కార్తీక మాసం సందర్భంగా నిత్యపూజ స్వామిని దర్శించుకున్న భక్తులకు పంచలింగాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులను దృష్టిలో ఉంచుకుని పంచలింగాల ఆవరణలో నిత్యపూజ స్వామి దేవస్థాన ఆవరణలో భక్తులు పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, విస్తరులు, వాటర్ ప్యాకెట్లు తదితర వ్యర్థ పదార్థాలను అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో ప్రధాన రహదారిలో, వంకలో, కోనేరు వద్ద కూలీలతో తొలగించి శుభ్రం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండారెడ్డి ఆలయ ఉద్యోగి చంద్ర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రేపు టిడిపి మైనార్టీల ఆత్మీయ సమావేశం

– మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

– టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశము మరియు మైనార్టీల ఆత్మీయ సమావేశం (సదస్సు) రాయచోటి పట్టణం,చెన్నముక్కపల్లె కంటి ఆసుపత్రి పక్కన ఉన్న నారాయణ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని , కార్యక్రమానికి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ లు హాజరు అవుతున్నారని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాయచోటి. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి మైనార్టీ నేతలు, కార్యకర్తలు,అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రాజంపేట ఆకేపాడు నుండి భక్తజన సందోహంతో రైల్వే కోడూరు మీదుగా వస్తున్న 21వ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమల మహా పాదయాత్రకు భారీ జనంతో భక్తి పాటలు,భజనలతో కలసి వస్తున్న ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నడక మార్గంలో కలిసి హృదయ పూర్వకంగా పూలమాలతో , శాలువాలతో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు సత్కరించారు.ఈసందర్బంగా వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి, కనీస వేతనం సవరణ చట్టం బోర్డ్ నంబర్ మలిసెట్టి వెంకట రమణ , రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున, సుధాకర్ రాజు,కె రమణారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి న్యాయపరమైన జీతాలు పెంచండి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు సిడిపిఓ కార్యాలయంలో జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయరామయ్య సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని, అంగన్వాడీలను కొంత మంది రాజకీయ నాయకుల అనుచరులు బెదిరించడం ఆపాలని కోరారు. రాజకీయ నాయకుల స్వార్థం కోసం అంగన్వాడీ స్కూల్ లో తాళాలు సచివాలయ సిబ్బంది చేత పగలకొట్టించడం అన్యాయం అని ఇది పూర్తిగా రాజకీయ నాయకుల దౌర్భాగ్యమని, అటువంటి వాటిని పూర్తిగా అపాలని ఆయన కోరారు.

# పి.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర,జిల్లా నూతన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని నాగార్జున ఐటిఐ కాలేజి నందు పి.ఎస్.వై.ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. పి.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణిని విడిచి కేంద్ర ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడంలో జాప్యం చేస్తుందని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సచివాలయాలతో సరిపెట్టి ఇంతవరకు ఎటువంటి డిఎస్సి గాని ఇతర నోటిఫికేషన్ ఇచ్చిన దాఖలాలు లేవు, చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా ప్రతి సంవత్సరం మారుతున్న కూడా ప్రభుత్వాలు ఉపాధి చూపించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు నేడు పేరుతో ఎన్నో పాఠశాలలను అభివృద్ధి చేసి ఈనాడు మేర్జింగ్ పేరుతో వాటిని మూసివేయడం చాలా దారుణం ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ఎన్నికల హామీలు చెప్పి ఈనాడువాటి ఊసే మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయం సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పక్కతెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల మెస్ ఫీజు 1850 రూపాయలు ఇస్తా ఉంటే మన రాష్ట్రంలో కేవలం 1400 రూపాయలు ఇవ్వడం చాలా దారుణమైన విషయం నెలలు గడుస్తున్నా హాస్టల్ వార్డెన్లకు మెస్ కాస్మోటిక్ చార్జీలు బిల్లులు చెల్లించకపోవడం ఈ ప్రభుత్వాన్ని నిర్లక్ష్య ధోరణి అని చెప్పేసి తెలియచెప్తా ఉన్నాం జగనన్న విద్యాదీవెన కూడా వాయిదాల పద్ధతిలో ఇప్పటివరకు చెల్లించకపోవడం యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడం జరుగుతోంది ఈ విధంగా విద్యార్థులను మానసిక గురి చేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టేంచే విధానాల ద్వారా పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను విద్యకు దూరం చేసే విద్య విధానాలను తీసుకొచ్చి వీరిని శాశ్వతంగా విద్యకు దూరం చేయడానికి విద్యాసంస్కరణలు తీసుకురా వడం జరుగుతుంది దీనిని విద్యార్థి యువజన సమైక్యగా పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ప్రజల పక్షాన రాష్ట్రస్థాయి ఉద్యమాలకు పి ఎస్ వై ఎఫ్ క్రియాశీలకంగా ప్రగతిశీల భావాలతో వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సభా కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శిగా బయన్నను, జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసులు ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా చిన్న, రమేష్, మౌలాలి, పవన్, చంటి, పుల్లయ్య, కళ్యాణ్, ప్రతాప్, రాయుడు, చంద్ర, శరత్, రాజశేఖర్ మరియు15 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాయలసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ములపాకు ప్రతాపరెడ్డి స్థానిక ప్రజా సంఘ నాయకుడు గడ్డం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా అన్నదాన కార్యక్రమానికి పెరుగుతున్న ఆదరణ..

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆదరణ పెరుగుతోంది. శనివారం స్థానిక మైదుకూరు రోడ్ లోని అన్వర్ హాల్ వద్ద స్వీటు కేసరి, గీరైస్, దాల్చా, పెరుగన్నం, మంచి రుచికరమైన భోజనాన్ని దాదాపు 845 మందికి ఆయన అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఆయన సేవలు నిరంతరం కొనసాగేందుకు ఆయనకు భగవంతునికరుణాకటాక్షాలువుండాలనిప్రజలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ధనార్జన కోసం ప్రాకులాడుతున్నారని, కానీ పుణ్యాన్ని సంపాదించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ పాల్గొన్నారు.



# మిట్స్ కళాశాలలో అంబరాన్నంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు

– ముఖ్య అతిథులుగా హాజరైన డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఏం.కె.హడ – అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శనివారం ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా న్యూఢిల్లీలోని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఏం. కె హడ పాల్గొన్నారు.ముందుగా కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరితో కలిసి జ్యోతిప్రజ్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏం.కె.హడ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి లక్ష్యం అనేది చాలా ముఖ్యమని,ప్రతి విద్యార్థి తమ లక్ష్యం కోసం ఇష్టపడి సాధించాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరికి తమ విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని,ప్రతి ఒక్కరు దానిని ఆస్వాదించేలా చేయాలన్నారు.ఈ విద్యార్థి దశ మీ వందేళ్ల జీవతానికి పునాది అని అన్నారు.విద్యార్థి దశ ఎంజాయ్ చేస్తూ తమ లక్ష్యాన్ని సాధించాలని ఆయన అన్నారు.మీకు ముఖ్యంగా ఏ రంగంపై ఆసక్తి ఉంటుందో,అందులోనే మీరు పట్టు సాధించాలన్నారు.అది ఏదశ అయిన మీరు ఎంజాయ్ చేస్తూ సాధిస్తేనే మనకు జీవితాంతం గుర్తు ఉంటుందన్నారు.మీ కలలు సాధించడం మీ చేతిలోనే ఉందనేది గుర్తు పెట్టుకోవాలన్నారు.సొసైటీకు పనికొచ్చే విధంగా సాంకేతిక రంగం కొత్త పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ మా కళాశాల మీద నమ్మకంతో మీ తల్లి దండ్రులు మా కళాశాలలో మిమల్ని చేర్పించి చదివిస్తున్నారని,అంతే నమ్మకంతో మీ భవిష్యత్తును ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తామని ఆయన



అన్నారు.బి.టెక్ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు ఏం.సి.ఏ ఏం.బి.ఏ విద్యార్థులకు రెండు సంవత్సరాలు చాలా ముఖ్యమని ఆయన అన్నారు.ఏం.కె హడ దేశానికి చాల ముఖ్యమైన వ్యక్తి అని,డిఫెన్సె రీసెర్చ్ డెవలప్మెంట్ అనేది ఎంతో ముఖ్యమైన సంస్థ అని,ఎన్నో డిఫెన్స్ కు సంబంధించిన పరిశోధనలు దేశానికిఅందిస్తున్నాయని,అదిప్రపంచానికిచాటుతున్నారని ఆయన అన్నారు. ఆయనసమయాన్నిమనకోసంకేటాయించిఇక్కడికి విచ్చేసినందుకు ధన్యవాదములుతెలియజేస్తున్నామన్నారు.ఆర్ఆర్ఆర్అకాడమీప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫస్ట్ ఇయర్ కో – ఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్ విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మదనపల్లి లో మందు బాబుల వీరంగం..

– ట్రావెల్స్ ఏజెంట్ పై దాడి...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లెలో మందుబాబులు వీరంగం సృష్టించారు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో స్థానికంగాఉండే ట్రావెల్స్ఏజెంట్పైదాడిచేసిగాయపరచారు. ఘటనకు సంబంధించి మదనపల్లిరెండవ పట్టణ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని రామకృష్ణ వీధిలో ఉంటున్న ఆనంద బార్ వద్ద అర్ధరాత్రి వేళ మందు బాబులు రెచ్చిపోయారు. కొత్త ఇండ్లకు చెందిన సాయి, పెద్ద మహేష్ అనే యువకులు అదే కాలనీలో ఉంటున్న ట్రావెల్స్ ఏజెంట్ ఉమా శంకర్ రెడ్డి (40)పై భారీ వద్ద గొడవకు దిగారు. మాట మాట పెరగ డంతో వెంట తెచ్చుకున్న ఇనుపరాడితో ఉమా శంకర్ రెడ్డి పై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఘటనను అడ్డుకోబోయిన మరో వ్యక్తిపైన దాడి జరిగింది. దాడి అనంతరం నిందితులు అక్కడినుంచి సాఫీగా వెళ్లిపోయారు. గాయపడిన బాధితున్నిస్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటన సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు బారు వద్దకు చేరుకొని విచారణఅనంతరంజిల్లా ఆస్పత్రి వద్దకు వచ్చి బాధ్యతలను పరామర్శించారు. ఘటనకుగలకారణాలనుఅడిగితెలుసుకునికేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 35వ రోజుకు చేరిన ఇంటింటికి జనసేన - టిడిపి కార్యక్రమం

– ప్రజలతో మమేకమవుతున్న శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇంటింటికి జనసేన – టిడిపి కార్యక్రమం 35 రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా కోళ్ల బైలు పంచాయతీ,బాబు కాలనీలో ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడిగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రక్షణ కరువైందన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై అక్రమ కేసులు బనాయించడం,దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగావిద్యుత్ ఛార్జీలు,పెట్రోల్,డీజిల్,బస్సు చార్జీలు అమాంతం పెంచేసి రాష్ట్ర ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి తర ుణంలో పవన్ కళ్యాణ్ డైనమిక్,చంద్రబాబు విజన్ కలయికతో కూడిన పాలన ప్రజలకు ఎంతో అవసరమని స్పష్టం చేశారు.వచ్చే శాసనసభ ఎన్నికలలో అధికారవైకాపాలుచిత్తుగాఓడించేందుకు ప్రజల సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ మల్లికా,జనసైనికులు తుపాకుల ధరణి రాయల్,ఆకుల శంకర, కోటకొండ చంద్రశేఖర్,తక్కోళ్ల శివ,యాసిన్,సోను,కోనేటి శ్రీనివాసులు,షేక్ బహదూర్ జనసేన నాయకులు,తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణ శివారు ప్రాంతమైన పుంగనూరు రోడ్డులోని వై జంక్షన్ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహ కాంపౌండుకు అవసరమైన రూ.5 లక్షల నగదును కే.అమర్నాథ్ విరాళంగా అందజేశారు.శనివారం ఈ నగదును అమర్నాథ్ సతీమణి యమన బలిజ సంఘం జేఏసీ నాయకులు వై.ఎస్ మునిరత్నంకి అందజేశారు.ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ తమకు ఎంతో ఇష్టమైన శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు మదనపల్లిలో చేయడం ఎంతో సంతోషమన్నారు.గత ఆరు నెలల కిందట మదనపల్లి పట్టణం మల్లికార్జున సర్కిల్లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి తాను రెండు లక్షలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.ఇప్పుడు వై జంక్షన్ లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహనికి చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ గోడకు అవసరమైన ఐదు లక్షల నిధులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఆదివారం ఎంతో వైభవంగా జరిగే ఈ శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి ముఖ్య ప్రజాప్రతి నిధులు,ముఖ్య కుల సంఘ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు హాజరై పెద్ద ఎత్తున విజయ వంతం చేయనున్నట్లు తెలిపారు.ఐదు లక్షలు విరాళం ఇచ్చిన అమర్నాథ్ దంపతులను బలిజ సంఘం నాయకులు అభినందించారు.



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం కడప చెన్నై ప్రధాన రహదారిలో నాలుగు ఎకరాల భూమి అయినటువంటి, కస్తూరిబా పాఠశాల ప్రక్కనే ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాహా చేసేందుకు కొంతమంది భోగస్ రికార్డుతో శ్రీకారం చుడుతున్నారు. ఓబులవారి పల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామంలో 1907, 1908 నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇటీవల ఉపాధ్యాయులకు ఐదు సెంట్లు చొప్పున ఎంపిక చేశారు. ఆ భూమిని కబ్జా కోసం 60 ఇంటి స్థలాలకు 50 బోగస్ డి పారాలను సృష్టించి చదును చేశారు. ఈ మండలంలో రెవెన్యూ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉన్నారని స్థానికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.